హైదరాబాద్ వార్త



## డిపాజిట్ దక్కలేదు అంటే..

హైదరాబాద్ నవంబరు 6 ప్రభాతవార్త : ఎన్నికల్లో అభ్యర్థులకు కనీసం డిపాజిట్ కూడా దక్కలేదనే మాట వింటుంటాం. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 34(1)(ఏ) నిబంధన ప్రకారం పోటీ చేసే అభ్యర్థులు డబ్బు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం జనరల్ కేటగిరీ వారికి రూ.10వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.5వేలు ఉంది. అభ్యర్థులు నామపత్రాలు దాఖలు చేసే సమయంలో ఈ సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత విజేతలను ప్రకటిస్తారు. పోలైన ఓట్లలో ఆరింట ఒక వంతు (16.6 శాతం) తెచ్చుకున్న వారికి డిపాజిట్ సొమ్ము తిరిగిచ్చేస్తారు. మిగిలిన వారికి ఆ సొమ్ము రాదు. ఈ పరిస్థితుల్లో నుంచి వచ్చిందే 'డిపాజిట్ కూడా దక్కలేదు' అనే మాట.

## షేక్‌పేటలో అజార్ పాదయాత్ర



షేక్‌పేట డివిజన్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్, కాంగ్రెస్ నాయకులు కె.ఉపేందర్‌రెడ్డి

ఫిల్మ్‌నగర్, నవంబర్ 6, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్‌లో హరిజనబస్తీ, బాలాజీనగర్, వినాయకనగర్‌లలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ అజారుద్దీన్ సోమ వారం పర్యటించి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ప్రముఖ సంఘ సేవకులు కె.ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు డి.సత్యనారాయణ, జూబ్లీహిల్స్ నియోజకవర్గం మహిళా అధ్యక్షులు ప్రీతి ఉపేందర్, రాజు, ముజీబ్, జ్యోతి, గీత, స్వరూప, జయమ్మ, ఉమా, మక్బూల్, ఆజాం, బి.సత్యనారాయణ, విక్టోరి రాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రాష్ట్రాలలో నష్టవస్తుందని తెలిసినా..
## తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్**



గాంధీనగర్‌లో ప్రచారంలో పాల్గొన్న ముషీరాబాద్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త: రెండు రాష్ట్రాల నష్టవస్తుందని తెలిసినా కూడా ధైర్యంగా తెలంగాణను ప్రకటించిన కాంగ్రెస్ సోనియాగాంధీకే దక్కుతుందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం గాంధీనగర్ డివిజన్‌లోని చిక్కడపల్లి బ్రిడ్జ్, చిక్కడపల్లి మార్కెట్ బాపూనగర్, కల్లెపల్లి లేన్(డాల్ఫ్ లేన్), పార్థీవాడ, త్యాగరాయ గానసభ వీధి, మాణిక్ బస్తీ, ఆంజనేయస్వామి దేవాలయం వీధి, పీ అండ్ టి కాలనీ తదితర ప్రాంతాల మీదుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేట ర్ వాజీద్ హుస్సే న్, శీలం సత్యనారాయణ, గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ, మారిశెట్టి నర్సింగరావు, సాయి కీర్త్ పాటిల్(బాబ్జీ), షేక్ సలీమ్, దోనేటి భానుచందర్ దోనేటి కెన్నడీ రాజు, వీడీ.కృష్ణ, సంగపాక వెంకట్, మేడి సురేశ్, మెరుగు శ్రీనివాస్‌యాదవ్, గుండెల్లి రవీందర్‌యాదవ్, జయ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌కు భారీ షాక్

**కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ కార్పొరేటర్లు**



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సమక్షంలో బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరిన కార్పొరేటర్ నిఖిలా సంగారెడ్డి

నార్సింగి, నవంబర్ 6 ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల వేళ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగులుతుంది. వరుసగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్‌ల నేతృత్వంలో వరుసగా ఇద్దరు కాంగ్రెస్ కార్పొరేటర్లు శ్రీనాథ్‌రెడ్డి, నిఖిలా సంగారెడ్డిలు బిఆర్ఎస్‌లో చేరి కాంగ్రెస్‌కు భారీ షాక్‌ను ఇచ్చారు. కార్పొరేటర్‌తో పాటు మరో 200.మంది కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. స్వయంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఆ ఇద్దరు కార్పొరేటర్లకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఇతర పార్టీలలోని ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్‌లోకి వరుస కడుతున్నారన్నారు. గత 15.ఏళ్లుగా కుగ్రామాలున్న రాజేంద్రనగర్ నియోజకవర్గంను వేల కోట్లను వెచ్చించి ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేశామని, ఆ విషయం ఇక్కడి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు బాగా తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ రాందాస్, కార్పొరేటర్లు చంద్రశేఖర్, పద్మావతిపాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, అస్లాం, సాగర్‌గౌడ్‌లు నాయకులు నాగరాజు, ఖాజా, గోపాల్, పాపయ్య, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కొలన్ హన్మంత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం**

నిజాంపేట్, నవంబర్ 6, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ వార్డులో సాయితేజ రెసిడెన్సీ వాసుల ఆహ్వానం మేరకు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి సమావేంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తీర్మాణం చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిక

చిక్కడపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం రాత్రి సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్ సమక్షంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు మారిశెట్టి నర్సింగరావు, సాయి కీర్త్ పాటిల్(బాబ్జీ), షేక్ సలీమ్, దోనేటి భానుచందర్ దోనేటితో పాటు పెద్దసంఖ్యలో బిఆర్ఎస్, బిజెపి నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షుడు గుర్రం శంకర్, గుర్రం చంద్రకళ, గాంధీనగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ, సీనియర్ కాంగ్రెస్ నేతలు కెన్నడీ రాజు, వీడీ.కృష్ణ, సంగపాక వెంకట్, మేడి సురేశ్, కెన్నడీ రాజు, వీడీ.కృష్ణ, సంగపాక వెంకట్, మేడి సురేశ్, మెరుగు శ్రీనివాస్‌యాదవ్, గుండెల్లి రవీందర్‌యాదవ్, జయ, కవిత తదితరులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ ఎంఐఎం అభ్యర్థిగా
## షేక్‌పేట్ కార్పొరేటర్ మహమ్మద్ పరాజ్



ఫిల్మ్‌నగర్, నవంబర్ 6, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ ఎంఐఎం అసెంబ్లీ అభ్యర్థిగా షేక్‌పేట్ కార్పొరేటర్ మహమ్మద్ పరాజ్‌ను ఆ పార్టీ ప్రకటించింది. ఎంఐఎం అధినేత సలావుద్దీన్ ఓవైసీ షేక్‌పేట్ కార్పొరేటర్ మహమ్మద్ పరాజ్‌ను ప్రకటించారు. రెండవసారి ఎంఐఎం కార్పొరేటర్‌గా గెలుపొందిన మహమ్మద్ పరాజ్ ఎంఐఎం షేక్‌పేట్ కార్పొరేటర్ ఎంఐఎం అధినేత సలావుద్దీన్ ఓవైసీకి అత్యంత విధేయుడు. ఏఐఎంఐఎం అభ్యర్థిని ఆ పార్టీ ప్రకటించడంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో చతుర్ముఖ పోటీ జరగనున్నది. దీంతో జూబ్లీహిల్స్ ఎంఐఎం అధినేత ఓవైసీ అభ్యర్థిగా తననే ప్రకటిస్తారని ఆ పార్టీ టికెట్ ఆశిస్తున్న నవీన్ యాదవ్ ఆశలు అడియాశలు అయ్యాయి. లక్ష 20వేల మైనార్టీ ఓట్లు జూబ్లీహిల్స్ నియోజవకర్గంలో ఉన్నాయి. 2018 ఎన్నికలలో నవీన్‌యాదవ్ ఏఐఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్నప్పటికీ, ఆ పార్టీ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నవీన్‌యాదవ్ దాదాపు 19వేల ఓట్లను సాధించడం జరిగింది. 2014లో ఏఐఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేసిన నవీన్ యాదవ్ రెండవ స్థానాన్ని పొంది స్వల్ప ఓట్లతో ఓడిపోవడం జరిగింది. ఎంఐఎం అభ్యర్థిగా అవకాశం వచ్చిన రాకున్నా ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వతంత్ర అభ్యర్థిగా నవీన్‌యాదవ్ పోటీచేసే అవకాశాలు ఉన్నాయి.

## బోరబండలో బిఆర్ఎస్ ఇంటింటికి ప్రచారం



బోరబండలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, నవంబర్ 6, ప్రభాతవార్త : నియోజకవర్గంలోని ప్రజలంతా తాము చేసిన అభివృద్ధిని చూసి తమకే మద్దతు ఇస్తూ ఓటు వేసి గెలిపించాలని జూబ్లిహిల్స్ శాసన సభ్యులు బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటిగోపినాథ్ అన్నారు. సోమవారం బోరబండ డివిజన్ పరిధి లోని పలు బస్తీల కాలనీలో నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు ఇచ్చి ఓట్లు అభ్యర్థించారు. నియోజకవర్గం పరిధిలో కోట్లాదిరూపాయలతో నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేయడం జరిగిందని అభివృద్ధిని చూసే తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. వినాయకరావునగర్‌లో పలు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణమోహన్, కోఆర్డినేటర్ విజయ్ సింహా, కబీర్, బైక్ రమేష్, తిరుపతి, ఆనంద్, సరళ, లియాకత్ ఆలీ పాల్గొన్నారు.

## గుండె పోటుతో బిఆర్ఎస్ నాయకుడు మృతి



యూసుఫ్‌గూడ, నవంబర్ 6, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేస్తూ అందరితో కలిసి మెలిసి ఉండే నాయకుడు అష్షుభాయ్ మృతి పార్టీకి తీరని లోటు అనీ ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. సోమవారం ఉదయం పార్టీ కార్యకర్తలతో కలిసి బస్తీలో ప్రచారం నిర్వహించిన అనంతరం ఇంటింటికి వచ్చి ఆకాస్మాత్తుగా గుండె పోటుతో అష్షుభాయ్ మరణించారు. ఈవార్త తెలియడంతో స్థానికంగా బస్తీ వాసులతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈసందర్భంగా స్థానిక శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్, నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, వార్డు కమిటి సభ్యులు సయ్యద్ రియాజ్, షరీఫ్ ఖురేషిలు అష్షు భాయ్ పార్థవ దేహాన్ని సందర్శించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

### బాలాజీనగర్ డివిజన్‌కి చెందిన బిజెపి నేతలు బిఆర్ఎస్‌లోకి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

కూకట్‌పల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త : బాలాజీ నగర్ డివిజన్‌లో బిజెపి పార్టీకి చెందిన నేతలు బిఆర్ఎస్‌లో చేరారు. బాలాజీనగర్ బిజెపి ఓబీసి అధ్యక్షులు నాగవల్లి నాయితో పాటు 20మంది బిజెపి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా ఆధ్వర్యంలో మాధవరం కృష్ణారావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# ఓవైపు ప్రచారాలు..
# మరోవైపు మంతనాలు

- బిజిబిజిగా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు
- ప్రత్యర్థుల బలాలు, బలహీనతలపై ఆరా
- సమాచార సేకరణకు ప్రత్యేక టీంలు
- అసంతృప్తులతో సీక్రెట్ మీటింగ్‌లు
- గ్రేటర్‌లో జోరందుకున్న రాజకీయం



హైదరాబాద్, నవంబర్ 6,ప్రభాతవార్త: ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో వివిధ పార్టీల అభ్యర్థులు బిజీబిజీగా గడుపుతున్నారు. ఇప్పటికే బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులల్లో పలువురు నామినేషన్ సైతం వేస్తున్నారు. ఈనేపథ్యంలో ఎన్నికల్లో ఏంచేయాలనే అంశాలపై తీవ్రంగా చర్చలు జరుపుతున్నారు. గెలుపుకోసం అందివచ్చే ఏఅవకాశాన్ని కూడా వదులుకోకుండా సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రత్యర్థుల బలాబలాలలు, వ్యతిరేఖక అంశాలపై ఆరా తీస్తున్నారు. నాయకులుకార్యకర్తలతో నిఘా ఏర్పాటు చేసి అసంతృప్తులు,అసమ్మతి వాదులను ఆకట్టుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. వారిని ఎలా తమవైపు తిప్పుకోవాలా అని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈక్రమంలోనే గ్రేటర్‌లోని వివిధ స్థానాల్లో పలు పార్టీల నుండి టికెట్ ఖరారైన అభ్యర్థులు ఎన్నికల రణరంగంలో ఎలాగైనా గెలిచితీరాలని ప్రత్యర్థిని మట్టికరిపించేందుకు చాణక్య వ్యూహాలను రూపొందిస్తున్నారు.

గ్రేటర్‌లోని 24 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ గోషామహల్, నాంపల్లి మినహా మిగతా అన్ని స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించిన ప్రచారంలో దూసుకుపోతుంది. కాంగ్రెస్ చార్మినార్ మినహా అన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. బిజెపి శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి ,మాల్కాజ్‌గిరిలను మినహాయించి అన్నిస్థానాల్లో అభ్యర్థులను నిలిపింది. అయితే పార్టీల అధిష్టానాల వ్యూహాలు ఎలా ఉన్నప్పటికీ స్థానిక నియోజకవర్గాల్లో పోటీచేసే అభ్యర్థులు మాత్రం తమ గెలుపుపైనే ప్రధాన దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ఎదుటి పార్టీల అభ ్యర్థుల బలాబలాలు, బలహీనతలు వారిపై స్థానికంగా ఉన్న అసంతృప్తితోపాటు వారికి వ్యతిరేఖంగా పనిచేసే నాయకులు తదితర అంశాలపై తమకు నమ్మకంగా ఉండే వ్యక్తులతో సమాచారం సేకరిస్తున్నారు. దీంట్లో భాగంగా తాము ఎవరితో సంప్రదింపులు జరిపితే ప్రత్యర్థికి వ్యతిరేఖంగా ఉన్నఓట్లు తమకు అనుకూలంగా మారుతాయనే కోణంలో ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థులు నమ్మిన వ్యక్తులతో పాటు ఇతర అభ్యర్థులకు వ్యతిరేఖంగా పనిచేసే వారితో నిత్యం రహస్య మంతనాలు జరుపుతున్నారు. దీంతో గ్రేటర్ రాజకీయం మరింత రంజుగా మారింది.

## అంబర్‌పేటకు కాలేరు వెంకటేష్ చేసిందేమీ లేదు: విహెచ్



అంబర్‌పేట జిహెచ్ఎంసి గ్రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వి.హనుమంతరావు

హైదరాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త : అంబర్‌పేటకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చేసిందేమీ లేదని మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. సోమవారం ఉదయం అంబర్‌పేట ఎంసిహెచ్ గ్రౌండ్‌లో వాకర్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం మార్నింగ్ వాకటర్స్‌తో కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.హనుమమంతరావు మాట్లాడుతూ అంబర్‌పేటలో సంక్షేమ పథకాలలో అవినీతి జరిగిందని తమ దగ్గర ఆదారాలు ఉన్నాయని అన్నారు. దళిత బంద్‌లో 30 శాతం కమిషన్, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో కూడా 30 శాతం కమిషన్ తీసుకున్నారని ఆరోపించారు. రాబోయేది ఇందిరమ్మ రాజ్యమని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రోహిన్‌రెడ్డిని ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంబర్‌పేట గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం

ఎఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరీ



ఎఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి,టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్ నుంచి బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పులిపాటి రాజేష్ కుమార్ బీ ఫారం అందుకున్న దృశ్యం

చార్మినార్,నవంబరు 6 ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండ అధికారంలోకి వస్తుందని ఎఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి,టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్‌లు అన్నారు.పాతబస్తీ బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పులిపాటి రాజేష్ కుమార్‌కు వారు గాంధీ భవన్‌లో బీ ఫారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెప్పనున్నారని తెలిపారు. పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిసి బిల్లుకు మద్దతు ఇచ్చిన రాజకీయ పార్టీకే బిసిల మద్దతు

**ఇవ్వని పార్టీల ప్రచారాన్ని అడ్డుకోవాలి**

**రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపు**

సైఫాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త: దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిల బిల్లుకు మద్దతు ఇచ్చే రాజకీయ పార్టీకే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సంపూర్ణంగా మద్దతు ఇస్తామని 14 బిసి సంఘాల మద్దతు ఉంటుందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. బిసి బిలుకు మద్దతు ఇవ్వని నాయకుల ప్రచారాన్ని బిసిలు అడ్డుకోవాలని ఆయన బిసిలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇస్తామని ప్రకటించడం పట్ల అభినందనలు తెలిపారు. అయితే ముఖ్యమంత్రి పదవితో బిజెపి సరిపెట్టడం సమంజసం కాదని, శాశ్వత పరిష్కారం బిసిలకు చట్ట సభలలో రిజర్వేషన్‌లు కల్పించడమేనని, ఇందుకోసం పార్లమెంట్‌లో బిసి బిల్లును ప్రవేశపెట్టాలని రాజకీయ పార్టీలను కోరారు. అన్ని రాజకీయ పార్టీలు అర్థబలం-అంగబలం కలిగి సమర్థులైన బిసి నాయకులు చాలా నియోజవర్గాల్లో ఉన్నప్పటికి జనాభ ప్రాతిపదికన తగినన్ని సీట్లు కేటాయించకుండా అన్యాయం చేశాయని, ఇప్పిటి వరకు బిఆర్ఎస్ కేవలం 23 సీట్లు కేటాయించి అన్యాయం చేసిందని, కాంగ్రెస్ పార్టీ మరొక అడుగు ముందుకు వేసి 20 సీట్లు కేటాయించి మరింతగా అన్యాయం చేసిందని ఊరించి అశాభంగం కలిగించిందని ఆయన ధ్వజమెత్తారు. చట్టసభలలో బిసిలకు 50 శాతం సీట్లు కేటాయించాలని మూడు దశాబ్దాలుగా అనేక పోరాటాలు నిర్వహించామని, ఢిల్లీలో కూడా ఉద్యమించామని, పది సార్లు ప్రధానికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును పాస్ చేసిన కేంద్ర ప్రభుత్వం బిసి బిల్లును ఎందుకు పెట్టడం లేదని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. మహిళా బిల్లులో బిసి మహిళలు సబ్‌కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు బిసి బిల్లు రాకపోతే ఇక ఎప్పుడు రాదని, 30 సంవత్సరాల పోరాట–ఉద్యమం వృదా అవుతుందని, బిసి బిల్లుకై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిసి నాయకులు నీల వెంకటేష్, పగిడాల సుధాకర్, టి.రాజ్‌కుమార్, మీనగా గోపి తదితరులు పాల్గొన్నారు.

### కాశీకి కోటి లింగాలు



ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాశీక్షేత్రంలో పూజలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా కోటి లింగాలను హైదరాబాద్‌లోని గాంధీనగర్‌కు చెందిన మహిళలు సిద్ధం చేశారు. సోమవారం గాంధీనగర్‌లోని హారహార కళాక్షేత్రంలో తాము తయారు చేసిన లింగాలతో పూజలు నిర్వహించారు.

## ఆకట్టుకున్న జాతీయ సాంస్కృతిక వేడుకలు



రవీంద్రభారతి, నవంబరు 6 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ అకాడమీ, న్యూ ఈడెన్ హైస్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రవీంద్ర భారతిలో ఆయా సంస్థలకు చెందిన రెండు వందల మంది చిన్నారి కళాకారుల భారతీయ శాస్త్రీయ, జానపద కళాంశాల ప్రదర్శనలతో జరిగిన జాతీయ సాంస్కృతిక వేడుకలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసి ఉర్రూతలూగించాయి. ముఖ్యంగా వినాయకకౌత్వం, ఏకదంతాయ, అయిగిరినందిని, సాగర సంగమమే, కృష్ణం కలియసకి అంశాలతో ఆధ్మాత్మిక శాస్త్రీయ; ఘల్లుఘల్లున, ఎవరివాడలోకి వెళ్లారే కృష్ణ, రాజస్తానీ, పంజాబీ, లంబాడా జానపద నృత్యప్రదర్శనలు మైమరపించాయి.



## 3వ సారి అధికారంలోకి రాగానే మహిళలకు మరిన్ని పథకాలు


మహిళలను బిఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కాలేరు

హైదరాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త: నల్లకుంట డివిజన్‌లోని తిలక్‌నగర్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సమక్షంలో అనేక మంది మహిళలు బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్ ఆధ్వర్యంలో అనేక మంది మహిళలు తిలక్‌నగర్ నుంచి వచ్చి ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కాలేరు కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి అనేక పథకాలను చేపట్టారని, కెసిఆర్ మహిళల పక్షపాతి అని, ఈ పథకాలను చూసిన మహిళలు బిఆర్‌ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని చెప్పారు. మూడవసారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు కెసిఆర్ మరి న్ని పథకాలు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 27 బిసి కులాలకు అన్యాయం చేసిన కెసిఆర్‌కు ఎన్నికల్లో బుద్ధిచెపుతాం

**కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణంగా మద్దతు: ఆళ్ల రామకృష్ణ ప్రకటన**


సమావేశంలో మాట్లాడుతున్న ఆళ్ల రామకృష్ణ

సైఫాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త: రాష్ట్రంలో టిఆర్‌ఎస్ ప్రభుత్వం రాగానే కుట్రపూరితంగా బిసి జాబితాలోని 27 కులాలను తొలగించి లక్షలాది మందికి విద్య, ఉద్యోగ రంగాలలో తీరని అన్యాయం చేసిం దని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీని చిత్తుగా ఓడిస్తామని ప్రభుత్వం తొలగించబడిన 27 కులాల పోరాట సమితి హెచ్చరించింది. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ నిజాం పాలనలో తెలంగాణ ప్రాంతానికి ఆంధ్ర నుంచి అణగారిని కులాలు రావడం జరిగిందని, వారు బిసి జాబితాలో కొనసాగుతున్నారని తెలిపారు. సిఎం కెసిఆర్ పది సంవత్సరాల క్రితం ఈ పేద, అణగారిన 27 కులాలను బిసి జాబితా నుంచి తొలగించడం జరిగిందన్నారు. తొలగించిన కులాలను బిసి జాబితాలో చేర్చాలని పది సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసినా కెసిఆర్ పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఈ 27 కులాలను బిసి జాబితాలో చేర్చుతామని, బిసి కులగణన చేపడతామని హామీ ఇచ్చిందని, ఈ నేపథ్యంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు.

## కార్వాన్ సెగ్మెంట్ మజ్లిస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు


ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేస్తున్న కౌసర్

మెహిదీపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త : కార్వాన్ సెగ్మెంట్ మజ్లిస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కౌసర్ మోహియుద్దీన్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా టోలిచౌకి ఎక్స్ రోడ్డు లిమ్రా హోటల్ వద్దకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకొని ఎంఐఎం జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అక్కడి నుంచి ఎండి లైన్స్ కంపెనీ బాగ్ మీదుగా భారీ బైక్‌ర్యాలీ నిర్వహించి లంగర్‌హౌస్‌లోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అంతనరం గోల్కొండ తహశీల్దార్ కార్యాలయంకు ( ఆర్ఓ కార్యాలయం) చేరుకొని నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కొమరయ్యకు అందజేశారు. అనంతరం కౌసర్ మోహియుద్దీన్ మాట్లాడారు. మజ్లిస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే తనను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రెండు పర్యాయాలు తనను ఎమ్మెల్యేగా గెలిపించడంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆయన వెంట గోల్కొండ, నానల్‌నగర్, లంగర్‌హౌస్ డివిజన్‌ల కార్పొరేటర్లు మహ్మద్ బద్రుదుద్దీన్, మహ్మద్ నసీరుద్దీన్, వజీ ఉజ్జమా సిద్దిఖీ నాయకులు తంగడపల్లి శివశంకర్, మత్స్య రేణుక, గోపాల్, తేరుపల్లి సునంద కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ ఖాయం: డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్


పార్టీలో చేరిన వారితో అభ్యర్థి పద్మారావు గౌడ్

తార్నాక, నవంబర్ 6 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజక వర్గం అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని తాను చేసిన అభివృద్ధితోరు తనను ప్రజలు గెలిపిస్తారని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.మా విజయం తథ్యం అని బీఆర్‌ఎస్ ఖాయం అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా లాలాపేట్‌లో ఆయన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయ కులు మోతె శోభన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో అభ్యర్థి పద్మారావు గౌడ్ కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రజలను ఓటు అభ్యర్థించారు. మహిళలకు పద్మారావు గౌడ్‌కు మంగళహా రతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, రాసూరి సునిత, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, సిహెచ్.సునిల్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, కోళ్ల వెంకటేష్ యాదవ్, పద్మారావు గౌడ్ కుమారుడు శ్రీనేత్ర గౌడ్, రామేశ్వర్ రావు గౌడ్, కిషోర్ గౌడ్,స్టాలిన్, రాజేష్ వైష్ణావ్, స్మిత కోటేష్ గౌడ్, వార్డు మెంబర్ యాదగిరి, గుండెల్లి మధుకర్, వంజరి వెంకటేష్, మధుబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గోషామహల్ అభివృద్ధిపై రాజాసింగ్‌కు సవాలు చేసిన మాజీ కార్పొరేటర్లు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్‌ఎస్ మాజీ కార్పొరేటర్ ముఖేష్‌సింగ్,ఈచిత్రంలో మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్

గోషామహల్, నవంబర్ 6ప్రభాత వార్త: ముఖ్యమంత్రి కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అను రాగ్ ఠాకూర్ స్పోర్ట్స్ మినిష్టర్‌పై బిఆర్‌ఎస్ మాజీ కార్పొరేటర్లు ముఖేష్‌సింగ్, పరమేశ్వరిసింగ్‌లు మండిపడ్డారు.సోమవారం మాజీ కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్,బిఆర్‌ఎస్ నాయకులు శశిరాజ్‌సింగ్,నరేష్‌సింగ్,దీపక్‌సింగ్, మనోజ్‌సింగ్‌లతో కలిసి మాజీ కార్పొరేటర్ ముఖేష్‌సింగ్ మాట్లాడుతూ గోషామహల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి రాజా సింగ్ నామినేషన్ ర్యాలీలో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు.గోషామహల్ నియోజక వర్గంలో అధికారం చేపట్టిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించే విషయం రాజాసింగ్‌కు తెలియదా అని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి పనులనే దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడి మెచ్చుకున్న విషయం ఠాకూర్‌కు తెలియదా అని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో రితేష్‌సింగ్,రాకేష్‌సింగ్,సర్దార్‌సింగ్,ధన్‌రాజ్‌సింగ్,నరేష్‌సింగ్ పాల్గొన్నారు.

## తెలంగాణ మార్షియస్ దేశాల సాంస్కృతిక ఒప్పందం

నాంపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త : ప్రపంచవ్యాప్తంగా ప్రతీ దేశానికి సాంస్కృతిక, సంప్రదాయ వైభవాలు ప్రత్యేకతను సంతరించుకొంటాయని, వాటిని ఇచ్చిపుచ్చుకోవడం వల్ల ఇరుదేశాల సంస్కృతి, సాంస్కృతిక విశ్వవ్యాప్తమవుతాయని, ఈ లక్ష్యంతోనే తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత ప్రత్యేకించి తెలంగాణ సంస్కృతి, కళలు, సంప్రదాయాలను సంయుక్తంగా నిర్వహించుకోవడం, ప్రోత్స హించుకోవడం లో భాగంగా తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు నిలయమైన సాహిత్య పుస్తకాలను మారిషస్ దేశంతో పంచుకోవడం జరిగిందని సింగిడి సాంస్కృతిక సంస్థ డైరెక్టర్ డా. విశ్వకర్మ డిఆర్‌కె తెలిపారు. ఈ మేరకు విశ్వకర్మ మారిషస్ దేశాధ్యక్షుడు పృథ్వీరాజ్‌సింగ్ రూపన్‌ను అక్కడి రాష్ట్రపతి భవన్‌లో కలిసి అరగంటసేపు చర్చించి తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ తరపున సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రచురింపబడిన పుస్తకాలను ఆయనకు వారితోపాటు మారిషస్ ఉపప్రధాని కవిదాస్ రమణ, మరిషస్ పర్యావరణ మంత్రి, మారిషస్ రాజధాని మేయర్ నజురుల్లా, క్యాట్రబోన్స్ నగర మేయర్ దుష్యంత్ రామ్‌లఖన్‌లకు కూడా ఆ ప్రచురణలను అందించారు.

## తెలంగాణలో కుటుంబ పాలన, ఎపిలో నియంత పాలన

**జై భారత్ నేషనల్ పార్టీ జాతీయ అధ్యక్షుడు గోరకపూడి చిన్నయ్యదొర**

సైఫాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తుంటే, ఎపి సిఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నియంత పాలన కొనసాగిస్తున్నారని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కౌన్సిలర్స్ ఛాంబర్స్ మాజీ ఛైర్మన్, జై భారత్ నేషనల్ పార్టీ జాతీయ అధ్యక్షుడు గోరకపూడి చిన్నయ్యదొర ఆరోపించారు. తెలుగు రాష్ట్రాలలో ప్రజలు వీరికి చరమగీతం పాడకపోతే భవిష్యత్తులో దుర్భర మైన జీవితాన్ని గడపవలసి వస్తుందని హెచ్చరించారు. సోమవారం చిన్నయ్యదొర క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి బిసిని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. గతంలో కెసిఆర్ దళితుడ్ని సిఎంగా చేస్తానని ప్రగల్భా లు పలికి పది సంవత్సరాలు తానే ముఖ్యమంత్రిగా కొనసా గారని, అంతేకాకుండా కుటుంబ పాలన చేశారని, ఎస్సీ వర్గీకరణ చేయలేకపోయారని, దళితులకు మూడు ఎకరాల భూమిని పంపిణి చేయలేదని ఆరోపించారు.

## కంటోన్మెంట్‌లో బిఆర్‌ఎస్‌ను గెలిపించాలి

**గజ్జెల నాగేశ్**


ఈస్ట్ మారేడ్‌పల్లిలో బిఆర్‌ఎస్ అభ్యర్థి లాస్యకు మద్దతుగా ప్రచారం చేస్తున్న గజ్జెల నాగేశ్ తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 6 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియో జకవర్గం బిఆర్‌ఎస్ అభ్యర్థి లాస్య నందితను గెలిపించాలని కోరుతూ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్,ఎన్నికల అడిషనల్ ఇన్‌ఛార్జి గజ్జెల నాగేశ్ సోమవారం మోండా డివిజన్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లి టీచర్ ్స కాలనీ, అంబేద్కర్ నగర్ బస్తీలలో పాదయాత్రలు జరిపి లాస్య గెలుపుకు కారు గుర్తుకు ఓటు వేయాలని గజ్జెల నాగేశ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు బాబయ్య యాదయ్య, పంగ రాజ య్య, భాస్కర్, బొట్టుశ్రీను, పరశరామ్, కొండయ్య, పంగ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వెన్నెల నామినేషన్

కంటోన్మెంట్, నవంబర్ 6 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటో న్మెంట్ ఎస్సీ రిజర్వుడ్ నియోజక వర్గం నుంచి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్నెల జీవి తరుపున సుచరిత నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్‌కు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

## జనసేనాని తీర్థం పుచ్చుకున్న ముమ్మారెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిజెపి నేత ప్రేమ్‌కుమార్

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 6, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందని బిజెపి నేత ముమ్మారెడ్డి చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ సోమవారం జనసేన పార్టీలో చేరారు. నగరంలోని జనసేనాని పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జనసేన అధి నేత పవన్‌కళ్యాణ్ ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీలో చేర్చుకున్నారు. అనంతరం ప్రేమ్ కుమార్ మాట్లాడు తూ పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం తాను పార్టీలో చేరానని కూకట్‌పలి నియోజకవర్గంలో జనసేన పార్టీ ప్రజల సహకారంతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## కూకట్‌పల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల బాహాబాహీ

కూకట్‌పల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్‌లో గల ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ కార్యకర్తల మధ్య భాహాబాహి జరిగి గొడవలకు దారి తీసింది. కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఆలస్యం కావడంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ ప్రసంగిస్తుండగానే కార్యకర్తల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుని భాహాబాహికి దిగారు. నియోజకవర్గంలోని బాలాజీ నగర్ బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన కార్యకర్తల మధ్య ముందుగా వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం భోజనశాల వద్ద జరిగిన గొడవలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు పరస్పర దాడులకు పాల్పడడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి.

## బస్తీల సమస్యలు పరిష్కరించాము

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**


బస్తీ ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, నవంబర్ 6 ప్రభాతవార్త: తాను ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే నాయకుడిని కాదని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి కృషి చేస్తున్నానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పద్మారావునగర్‌లోని లక్ష్మీ, సప్తగిరి అపార్ట్‌మెంట్‌ల వాసులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార్ట్‌మెంట్ వాసులు ఎప్పుడు తన వద్దకు వచ్చి ఏ సమస్య చెప్పి నా పరిష్కరిస్తూ వచ్చానని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ , తాగునీరు, విద్యుత్ వంటి అనేక సమస్యలు పరిష్కరిం చామని తెలిపారు. మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## బిఆర్‌ఎస్ బిజెపిలకు గుడ్‌బై.. కాంగ్రెస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయారెడ్డి

ఫిల్మ్‌నగర్, నవంబర్ 6, ప్రభాతవార్త : బద్దం బాల్‌రెడ్డి నగర్, ఫిల్మ్‌నగర్, జూబ్లీ హిల్స్‌లో బిఆర్‌ఎస్, బిజెపి నాయకులు రోబోశ్రీను, రామారావు, ఉస్మాన్, సాయి లతో పాటు ఇతరులు ఖైరతా బాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాం గ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రె స్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బిఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.విజయారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దళితబంధు పథకాన్ని బిఆర్‌ఎస్ బంధులా గా బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని పేద దళితుల అసైన్డ్ భూములను ప్రభుత్వం లాక్కుంటున్నదని, ఇల్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని మోసం చేసిందన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన దళితసేన తెలంగాణ మహిళా విభాగం నాయకురాలు

ధర్నాచౌక్, నవంబర్ 6,ప్రభాతవార్త: దళిత సేన తెలంగాణ మహిళా విభాగం నాయకురాలు రెడ్డి మల్ల పార్వతి ముషీరాబాద్ రిటర్నింగ్ కార్యాల యంలో స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేషన్ దాఖ లు చేశారు. ఈనెల 3వ తేదీ నుండి నామి నేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం ఆమె నామినేషన్ పత్రాలను ఆర్ఓ లక్ష్మీ నారాయణకు అందచేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్ర మాలతోపాటు దళితుల అభ్యున్నతికి కృషి చేస్తు న్న తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశా రు. ఇప్పటి వరకు మొత్తం ముషీరాబాద్ రిట ర్నింగ్ కార్యాలయంలో రెండు నామినేషన్లు దాఖ లు అయినట్లుగా ఆర్ఓ లక్ష్మీ నారాయణ తెలిపారు.

## ఆరు గ్యారెంటీ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



మూసాపేట, నవంబర్ 6, ప్రభాతవార్త : ఆరు పథకాలకు పలువురు ఆకర్షితులై మూసాపేట్ డివిజన్ నుండి బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు నజీర్ 200మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్య కర్తల విస్తృత స్థాయి సమావేశం ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్‌లో జరిగింది. ఈ సమావేశంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బిఆర్‌ఎస్ పదిఏండ్ల పాలనలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. ప్రతీ ఒక్కరు చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్కాజగిరి పార్లమెంట్ ఇంచార్జీ మల్లు రవిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమల్లోకి తెస్తారని తెలిపారు. మహిళలకు గృహలక్ష్మీ పథకం కింద రూ.2500, వంట గ్యాస్ రూ. 500, ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేయడం, వృద్ధులకు పెన్షన్ రూ. 4000, చదువుకునే విద్యార్థులకు 5లక్షల రూపాయల వరకు వికాస్‌కార్డు, కౌలు రైతులకు రూ. 15000, కూలీలకు రూ. 12000 అందిస్తుందని తెలిపారు.

## రాజేంద్రనగర్‌లో కమలం గెలుపు తథ్యం : తోకల శ్రీనివాస్‌రెడ్డి

**బిజెపిలో చేరిన బిఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు**


రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన బండ్లగూడ కార్పొరేషన్ కిస్మత్‌పూర్‌కు చెందిన బిఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు

నార్సింగి, నవంబర్ 6 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కమలం గెలుపు తథ్యమని బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని మణికొండ, పీరం చెరువు, కిస్మత్‌పూర్, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాలలో తోకల భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. కిస్మత్‌పూర్‌కు చెందిన బిఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తోకల సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని, రాష్ట్ర వస్తుందని తెలిపారు. ముఖ్యంగా 18-35.ఏళ్ల మధ్య వయసున్న యువత పెద్ద ఎత్తున బిజెపికి అండగా నిలుస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో యువత ఎవరి వైపు మొగ్గితే వారిదే గెలుపు అవుతుందని, వారి ఓట్లే అత్యధికంగా ఉన్నాయని తోకల స్పష్టం చేశారు. బారెడు చెప్పడం, శారెడు కూడా చేయలేక చెతికిల పడడం బిఆర్‌ఎస్ పార్టీకి అలవాటేనని, ఈ విషయంను గమనిస్తున్న ప్రజలు ఈ దఫా గట్టి గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. కిస్మత్‌పూర్‌కు చెందిన లంకల శ్రీధర్‌రెడ్డి, మల్లారెడ్డి, టక్కరి గోపాల్ ముదిరాజ్, రాంరెడ్డి, యాదగిరి యాదవ్‌లు తమ అనుచరగణంతో కలిసి బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పోరేషన్ అధ్యక్షులు మహేష్ యాదవ్, సీనియర్ నేతలు మల్లారెడ్డి, శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## బిసిల రాజ్యాధికారమే బ్లూ ఇండియా పార్టీ లక్ష్యం

**పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్‌గౌడ్**


అభ్యర్థులు భీఫాం ఇస్తున్న రాష్ట్ర అధ్యక్షులు బొంగు ప్రసాద్‌గౌడ్

హైదరాబాద్, నవం బర్ 6,ప్రభాతవార్త: బిసిలకు రాజ్యాధి కారం సాధించడమే బ్లూఇండియా పార్టీ లక్ష్య మని ఆపార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్‌గౌడ్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసిల జనాభా సగానికిపైగా ఉంటుందని కానీ ఇప్పటివరకు ఒక్కరుకూడా బిసిముఖ్యమంత్రి కాలేదన్నారు. ఇప్పటివరకు నడుస్తున్న పార్టీలన్నీ అగ్రకులాలకు చెందినవేనని అందుకు ఆయా కులాలవారు ముఖ్యమంత్రులు అవుతున్నారన్నారు. బిసిల కోసం బిసిలచేత నిర్మించబడ్డ పార్టీ ఒక్కటికూడా లేదన్నారు. అందుకే బ్లూఇండియా పార్టీ అవిర్భవించిదని తమపార్టీలో బిసి,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు జనాభా దామాషా ప్రకారం అధికారంలోనూ, ఇతర అన్నిరంగాలోన్లనూ వాటా కల్పిస్తామ న్నారు. ఈసందర్భంగా వివిధ నియోజకవర్గాలకు పార్టీ అభ్యర్థులను ప్రకటించి బీఫాంలు అందజేశారు. ఈకార్యక్రమంలో భూపాల్, సెక్రటరీ బానోత్ లింగన్న, ట్రేజరర్ మధు, స్టేట్‌సెక్రటరీ విఠల్ రాథోడ్, బక్కప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో సేవా రంగంలో మరో అడుగు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 6, ప్రభాతవార్త : రాందేవ్‌రావు ఆసుపత్రి యాజమాన్యం తమ సేవలను మరింత విస్తృతం చేయడానికి సేవారంగంలో మరో అడుగు ముడుకేసింది. చైతన్య మెమోరియల్ ట్రస్ట్, రాందేవ్ రావ్ ఆసుపత్రి సంయుక్తంగా కుముదిని దేవి నర్సింగ్ కళాశాలను, పాఠశాలను సోమవారం ప్రారంభించామని నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడు తూ 3 సంవత్సరాల జిఎన్ఎం కోర్స్, 4 సంవత్సరాల బిఎస్సీ నర్సింగ్‌కోర్సును ప్రారంభిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు మాత్రమే తీసుకొని సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా అత్యాధునిక బిల్డింగ్, హాస్టల్ సదుపాయాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిభావంతులైన అధ్యాపకులు, అత్యాధునికమైన ల్యాబ్ సౌకర్యం, సువిశాలమైన ప్రాంగణంలో నర్సింగ్ కోర్స్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో చైతన్య ట్రస్ట్ సభ్యులు, రాందేవ్‌రావ్ ఆసుపత్రి ట్రస్ట్ సభ్యులు, రాందేవ్‌రావు ఆసుపత్రి ఎండి డా.కె.కమలాకర్, సీఈఓ డా.యోబు, అడ్మిన్ మేనేజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం వచ్చాయా?

**బస్తీవాసులను అడిగిన కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్‌రెడ్డి**

హైదరాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త : కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ పథకం ఇళ్లలో అల్లుడు వస్తే ఏడ ఉంటాడు..అని చెప్పిన సిఎం కెసిఆర్ మీకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చాడా? అని అంబర్‌పేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి ప్రజలను అడిగారు. బిఆర్‌ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. సోమవారం సాయంత్రం కాచిగూడ డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అధికార పార్టీపైన, స్థానిక ఎమ్మెల్యేపైన కోపంగా ఉన్నారని, డబుల్ బెడ్‌రూమ్‌లు, దళిత బంద్, బిసి బంద్, రేషన్‌కార్డు లు, పనిచేయని ఆరోగ్యశ్రీ, నిరుద్యోగం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని చెప్పారు. డబుల్ బెడ్‌రూమ్‌లు, రేషన్‌కార్డులు, ఆరోగ్యశ్రీ, నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే గారు గ్యారంటీలు తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు పి.నారాయణస్వామి, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

## గోషామహల్ కాంగ్రెస్ మీడియా ఇన్‌చార్జ్‌గా గోకరన్‌సింగ్


నియామకపత్రాన్ని అందుకుంటున్న గోరకరణ్‌సింగ్

అఫ్జల్‌గంజ్, నవంబర్ 6 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ,ప్రచార మీడియా ఇన్‌చార్జ్‌గా గోకరణ్‌సింగ్ నియమితుల య్యారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమం లో ఏఐసిసి ఇన్‌చార్జ్ విష్ణునాదన్,గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సునీతరావు సమక్షంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో అప్పగించిన ప్రచార కార్యక్రమాల భాద్యతలను సమర్దవంతంగా నిర్వహిస్తానన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తాన న్నారు. తన కు పదవి భాద్యతలు అప్పగించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రోహిన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకటేశ్వర డివిజన్‌లో దానం నాగేందర్ పాదయాత్ర

ఫిల్మ్‌నగర్, నవంబర్ 6, ప్రభాతవార్త : ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటేశ్వర డివిజన్ నందినగర్, ఇబ్రహీం నగర్, నూర్‌నగర్, గురు బ్రహ్మనగర్‌లో సోమవారం ఖైరతాబాద్ బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ పాదయాత్ర చేసి గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మున్నె కవితరెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ రాములు నాయక్, మాజీ కార్పొరేటర్ భారతి నాయక్, బాబానాయక్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### ప్రజాశాంతి పార్టీ అభ్యర్థుల తొలి జాబిత విడుదల

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 6, ప్రభాతవార్త : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజా శాంతి పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను సోమవారం ప్రకటించిది. 12మంది అభ్యర్థులో మొదటి జాబితాను ఆ పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేసేందుకు 344మంది టికెట్ కావాలని అప్లికేషన్ పెట్టుకు న్నారని తెలిపారు. అన్ని వర్గాలకు తన పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. మంగళవారం రెండో జాబితా విడుదల చేస్తామని తెలిపారు.

## రైల్వే పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి : కిషోర్ బాబు

కంటోన్మెంట్,నవంబర్ 6 ప్రభాతవార్త: పెన్షనర్లకు మెరుగైన సేవలు అందించేందుకు దక్షిణ మధ్య రైల్వే కృషి చేస్తుందని ప్రిన్సిపాల్ ఛీఫ్ పర్సనల్ ఆఫీసర్ కిషోర్ బాబు, ఛీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. సోమవారం సికింద్రాబాద్ రైల్ నిలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్ ఫెడరేషన్ 58వ సర్వ సభ్య సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.


నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి డిజిటల్ ఎన్నికల ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న తెలంగాణ బిజెపి అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, రాజ్యసభసభ్యులు కె.లక్ష్మన్,పరిశీలకులు తరుణ్‌చుంగ్,బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ


బిఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి


రాజేంద్రనగర్ బిఆర్‌ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ నార్సింగి మున్సిపాలిటీలో జోరుగా ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి

# రాజేంద్రనగర్‌లో పోటీకి ఎంఐఎం అభ్యర్థి

మైలార్‌దేవ్‌పల్లి, నవబంరు 6 ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి ఎంఐఎం పార్టీ బలమైన అభ్యర్థిని పోటీ లోకి దింపాలని భావిస్తోంది. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని సులేమాన్‌నగర్, శాస్త్రి పురం డివిజన్లలో జిహెచ్‌ఎస్ ఎన్నికల్లో ఎంఐఎం కార్పొరేటర్లు విజయం సాధించారు. ఇప్పటికే రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థులను బిఆర్‌ఎస్, బిజెపి,కాంగ్రెస్,బిఎస్‌పి పార్టీలు ప్రకటించాయి. ఎంఐఎం ఇంత వరకు తమ పార్టీ అభ్యర్థిని ప్రకటించ లేదు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి ఎంఐఎం తరుపున పోటీ చేయటానికి పార్టీకి చెందిన పలువురు నాయకులు ఆసక్తి చూపుతున్నారు. కాగా ఎంఐఎం పార్టీ మాత్రం రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి ఈ సారి ఎన్నికల్లో బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని నిర్ణయానికి వచ్చింది. 2009లో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏర్పడింది. 2009లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి ఎంఐఎం పార్టీ తరుపున పోటీ చేసిన వై.మురళీధర్‌రెడ్డికి 23,300 ఓట్లు లభించాయి. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో నిల బడిన జాకీర్ హుస్సేన్‌కు 49,053 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం ఎంఐఎం ఎమ్మెల్సీగా కొనసాగు తున్న మీర్జా రెహ్మత్ బేగ్‌ను 2018 ఎన్నికల్లో రాజేంద్రనగర్ నుంచి ఎంఐఎం పార్టీ తరుపున నిలబెట్టింది. మీర్జా రెహ్మత్ బేగ్‌కు 46,547 ఓట్లు లభించాయి.

గత ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎంఐఎం మూడవ స్థానం లో నిలిచింది. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో దాదాపు లక్షా యాభై వేలు మైనార్టీ ఓట్లు ఉన్నందున రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఏలాగైనా ఈసారి పాగా వేయాలని ఎంఐఎం గట్టి పట్టుదలతో ఉంది. ఎంఐఎంకు చెందిన ఓ కార్పొరేటర్‌కు రాజేంద్రనగర్ టిక్కెట్ లభించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అత్తాపూర్‌కు చెందిన ఎంఐఎం నాయకుడు సైతం రాజేంద్రనగర్ టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. కాగా ఎంఐఎం అధినేత,ఎంపి అసదుద్దీన్ ఓవైసీ త్వరలో బహదూర్‌పుర, కార్వాన్, జూబ్లీహిల్స్ అభ్యర్థులను ప్రకటిస్తామని వెల్లడించారు.

### ప్రభుత్వ సంగీత నృత్యకళాశాలల వార్షిక పరీక్షల ఫలితాలు విడుదల



నాంపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని 13 ప్రభుత్వ సంగీత నృత్యకళాశాలలో ఆయా అంశాలకు సంబంధించిన డిప్లమా, సర్టిఫికెట్ కోర్సుల వార్షిక పరీక్షల ఫలితాలను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సోమవారం విడుదల చేశారు. 2022-23 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ సంగీత, నృత్యకళాశాలలో జూలై 2023 నెలలో నిర్వహించిన డిప్లమా, సర్టిఫికెట్ కోర్సులకు హాజరైన విద్యార్థుల ఫలితాలను ఆయా కళాశాలలకు పంపించడం జరిగిందని తెలుగు విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం అసిస్టెంట్ రిజిస్ట్రార్ నర్సింహామూర్తి తెలిపారు.

# అణగారిన వర్గాలకు మేలు జరుగాలంటే కాంగ్రెస్ గెలువాలి

### నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ యాదవ్



నార్సింగిలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ ముదిరాజ్‌కు ఓటు వేయాలని జోరుగా ప్రచారం చేస్తున్న అశోక్ యాదవ్

నార్సింగి, నవంబర్ 6 ప్రభాతవార్త : అణగారిన వర్గాలకు మేలు జరుగాలంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీ గెలువాలని, అధికారంలోకి రావాలని నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం నార్సింగిలోని పలు ప్రాంతాలలో కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌కు ఓటు వేయాలని కోరుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ ఈ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ గాలీ బలంగా వీస్తుందని, ప్రజలంతా కాంగ్రెస్ గెలుపు కోసం ఉవ్విళ్లూరుతున్నారన్నారు. పదేళ్ల నుంచి కాంగ్రెస్, బిజెపి పాలన చూసి విసుగు చెందారని, మళ్లీ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వచ్చేందుకు సిద్ధపడుతున్నారన్నారు. ఎన్నికల్లో అలవి కాని హామీలివచ్చి, మాయ మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్‌ఎస్‌కు ఈ సారి ప్రజలు షాక్ ఇవ్వబోతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, ఫలితంగా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

### తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుంది : తలసాని



.బెంగాలీ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా సమ్మేళణ్ లో పాల్గొన్న మంత్రి తలసాని

బేగంపేట అక్టోబరు 6,ప్రభాతవార్త: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తరువాత అభివృద్ధిలో దూసుకెళ్తుందని,సనత్‌నగర్ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.రాంగోపాల్‌పేట డివిజన్ కళాసీగూడా లో బెంగాలి సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా సమ్మేళణ్ కు తలసాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేతృత్వంలోని ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో రోడ్ల అభివృద్ధి,ఫ్లై ఓవర్లు,అండర్ పాస్‌ల నిర్మాణం,పార్కుల అభివృద్ధి వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి విశ్వనగరంగా తీర్చిదిద్దామన్నారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణా గౌడ్,సమాజ్ అధ్యక్షులు షేక్ అబుల్ హుస్సేన్,మేహదుల్ కదుషా,సుమీర్ అల్టా,సుశాంత్ కంజీలాల్ ,ఉత్తమ్ బాబు,జగదీష్ వరమ,పబ్బా ప్రకాష్ పాల్గొన్నార

# సమిష్టిగా కృషి చేద్దాం.. రికార్డు విజయం సాధిద్దాం

### అంబర్‌పేట్ బిఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్



బూత్‌కమిటీ సభ్యులు సమావేశంలో మాట్లాడుతున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, నవంబర్ 6,ప్రభాతవార్త: అంబర్‌పేట్ నియోజకవర్గం లో నాయకులు,కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషిచేసి అంబర్ పేట్‌లో మరోసారి బిఆర్‌ఎస్ జెండా ఎగురవేద్దామని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. ఈమేరకు సోమవారం కాచిగూడ మున్నూరుకాపు సంఘం భవనంలో నియోజకవర్గ బూత్ కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. దీనికి నియోజకవర్గ పరిశీలకులు గంద్ర మోహన్‌రావు, కార్పొరేటర్లు, విజయ్‌కుమార్‌గౌడ్, పద్మావెంకట్‌రెడ్డి లతోపాటు సుమారు 1200మంది బూత్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వర్‌రావు బూత్ కమిటీ సభ్యులకు ప్రజలో మెదిలే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, మాట్లాడాల్సిన పద్దతులపై అవగాహన కల్పించారు. అనంతరం కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ అంబర్‌పేట్ ప్రజలు బిఆర్‌ఎస్ పట్ల సానుకూలంగా ఉన్నారని మనం మరింత చొచ్చుకుపోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో బిఆర్‌ఎస్‌ను ఆపేశక్తి ఎవరికీ లేదని మనం ఖచ్చితంగా విజయం సాధిస్తామని భరోసా కల్పించారు. సిఎం కెసిఆర్ పెద్దదిక్కుగా నిలబడి తెలంగాణను అభివృద్ధి దిశ గా పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు ప్రజలకు గతం లో ఎన్నడూ చూడని సంక్షేమ పథకాలతో లబ్దిని చేకూర్చారని అన్నారు.

# యువతరం కేసీఆర్ చేసిన ప్రగతివైపు చూస్తోంది

### బిఆర్‌ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీ



హాఫీజ్‌పేట్ డివిజన్‌లో ఎన్నికల సభలో పాల్గొన్న బిఆర్‌ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో యువతరం కేసీఆర్ చేసిన ప్రగతివైపు చూస్తుందని శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ అన్నారు. హా ఫీ జ్ పే ట్ డివిజన్ పరిధిలోని గంగారంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆతీ ్మయ సమావేశం ఏర్పాటు చేశారు. నూతన పార్టీ కార్యాలయాన్ని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా హాఫీజ్‌పేట్ డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు బాలింగ్ గౌతంగౌడ్ ఆధ్వర్యంలో శాంతినగర్‌కు చెందిన బిజెపి కార్యకర్తలు బీఆర్‌ఎస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ మాట్లాడుతూ..శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హాయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. యువకులంతా బీఆర్‌ఎసవైపే ఉన్నారని, పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలని ఆయన అన్నారు. యువత విద్యాబుద్దులు నేర్చుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు,బీఆర్‌ఎస్ పార్టీ అభిమానులు,యువకులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో బిఆర్‌ఎస్‌ను గెలిపించాలి

### లాస్య నందిత



బొల్లారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్‌ఎస్ అభ్యర్థి లాస్య,లోకనాథం తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 6 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్‌ను గెలిపిస్తే పెండింగ్ సమస్యలు పరిష్కరించి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా మారుస్తానని అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. సోమవారం 8వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి కారుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యుడు లోకనాథం, బోయిన్‌పల్లి మార్కెట్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు పింజర్ల మురళీ యాదవ్, శివా, రవికుమార్, అనీల్ గౌడ్, సుశీల్, శివా, చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చార్మినార్‌లో బిజెపి విజయం కోసం కృషి చేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు,చార్మినార్ అభ్యర్థి మెఘారాణి అగర్వాల్ తదితరులు

చార్మినార్, నవంబరు 6 ప్రభాతవార్త : పాతబస్తీ మహావీర్‌దల్‌లో ఏర్పాటు చేసిన చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కార్యాలయాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారావు నియోజకవర్గం అభ్యర్థి మెఘారాణి అగర్వాల్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు,కార్యకర్తలు చార్మినార్‌లో బిజెపి విజయం కోసం కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో గోవా సిటి బిజెపి అధ్యక్షులు సదానంద్ తావ్డే,గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు పాండు యాదవ్,ఉపాధ్యక్షులు ఎం.కుమార్,మాజీ కార్పొరేటర్ పాశం సురేందర్,బిజెపి నాయకులు పవన్ మ్హిశ,నరేష్ అవస్థి,ఉమేష్ సింగానియా,అశోక్ కుమార్ సెన్,తరుణ్ అగర్వాల్,ఫంకజ్ అగర్వాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### మైనార్టీల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ కృషి

తార్నాక, నవంబర్ 6 ప్రభాతవార్త: అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు బీఆర్‌ఎస్ లో చేరుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. సాయంత్రం తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో శాంతినగర్‌లో పద్మారావుగౌడ్ సమక్షంలో మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతరులు సుమారు 300 మంది యువకులు బీఆర్‌ఎస్‌లోకి చేరారు. పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా పద్మారావు గౌడ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ మైనార్టీలకు సంపూర్ణ న్యాయం చేసేది కేవలం బీఆర్‌ఎస్ పార్టీయే అన్నారు. రాష్ట్రంలో మూడో సారీ హాట్రిక్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి,త్రినేత్ర గౌడ్, రామేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కజకిస్థాన్ కాన్సులర్ బాధ్యతల విస్తరణ

హైదరాబాద్, నవంబర్ 6,ప్రభాతవార్త: కజకిస్తాన్ కాన్సులర్ బాధ్యతలను విస్తరిస్తున్నట్లు కజకిస్థాన్ రాయభారి నూర్గాన్ ఝల్గాస్బయేవ్ తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాయబారి మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గౌరవ కాన్సుల్‌గా ఉన్న డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీఖాన్ ఓడిషా, మధ్యప్రదేశ్ ,ఛత్తీస్‌ఘడ్ బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ కజకిస్తాన్ కాన్సులేట్ కాన్సులర్‌కు ఈరాష్ట్రాలను చేర్చడం వల్ల భారత్ -కజకిస్థాన్ దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక, సాంస్కృతిక ,మానవతా సంబంధాలు విస్తరణకు తోడ్పడతాయని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

బేగంపేట నవంబరు 6,ప్రభాతవార్త : సనత్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని,తాను విజయం సాధిస్తే అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు.సోమవారం బేగంపేట డివిజన్ లో బీఆర్‌ఎస్ కు చెందిన ఎండీ సలీంఖాన్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా భారీ సంఖ్యలో యువకులు,మహిళలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.వీరిని డాక్టర్ కోట నీలిమా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భం గా పలువురు మహిళలు తమకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని,ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అమా నుల్లా ఖాన్,నాయకులు హనీఫ్,ఆజాం,అజీజ్,సర్వర్‌ఖాన్, నజీర్,పరుశురాం, మహేష్,ఆకాష్ మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## కెపి వివేకానంద్ గెలుపు కృషి చేయాలి



ప్రచారంలో పాల్గొన్న బిఆర్‌ఎస్ నేతలు

నిజాంపేట్, నవంబర్ 6, ప్రభాతవార్త : బిఆర్‌ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి, డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్‌ఎంసి బిఆర్‌ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్‌రెడ్డి, కార్పోరేటర్ సురేష్‌రెడ్డి, కో ఆప్షన్‌సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, నాయకులతో కలిసి 12వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2, గాయత్రి గార్డెన్స్, బాలాజీ హిల్స్ వంటి పలు ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కెపి వివేకానంద గెలుపుకు కృషి చేయాలని కోరారు. పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేని గెలిపించుకోవాలని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సబిత జలంధర్‌రెడ్డి, బక్క మల్లేష్, గోపాలకృష్ణ ముదిరాజ్, నిరుడు యాదగిరి, రామ్ కుమార్, వెంకటేష్, బట్ట మురళీ, గాలీ శ్రీనివాస్, జి.శ్రీను, గోపి, చంద్రమౌళి, మహేష్, రమేష్, సురేష్, గణేష్ పాల్గొన్నారు.

### కెసిఆర్‌కే మా మద్దతు..వివేకానంద్‌ని మెజార్టీతో గెలిపించుకుంటాం

పేట్‌బషీరాబాద్.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ ఎంజెగార్డెన్‌లో వీరశైవ లింగాయతవారు నిర్వహించిన వీరశైవ లింగాయత్‌ల ఆత్మీయ సమ్మేళన సభలో సోమవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో ఉన్న వీరశైవ లింగాయత్ వారి మద్దతు తెలుపుతూ పెద్దలు రానున్న ఎన్నికలలో తమ పూర్తి మద్దతు తెలియజేస్తూ భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వీరశైవ లింగాయత్ సమాజాభివృద్ధికి ఎల్లవేళలా ముందుంటానని అన్నారు. ముఖ్యమ ంత్రి కెసిఆర్ నేడు బేధాభిప్రాయాలు లేకుండా అన్ని మతాలు, కులాల వారిని ఆదరిస్తూ సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కోలుకుల జగన్, మాజీ కార్పోరేటర్ సురేష్‌రెడ్డి, పోలె శ్రీకాంత్, జంగమ గురువులు విశ్వనాథం స్వామి, చందస్వామి, శాంతయ్య స్వామి, రాచయ్య స్వామి, మల్లికార్జున్‌స్వామి, వీరశైవ సమాజం పెద్దలు శెట్టి ప్రకాష , నాగరాజ్‌గౌడ్, మల్లికార్జున్, వీరేశం, రాజప్ప, కృష్ణ, బస్వారాజ్ మూలా, శంకర్, సూర్యచందర్‌రావు, శరణిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌లోకి గంభీరావుపేట గంగపుత్ర సంఘం ప్రతినిధులు

హైదరాబాద్ నవంబరు 6 ప్రభాతవార్త: గంభీరావుపేట గంగపుత్ర సంఘం హైదరాబాద్ శాఖకు చెందిన ప్రతినిధులు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నేతృత్వంలో బిఆర్‌ఎస్ పార్టీలో సోమవారం చేరారు. మంగలపల్లి యాదయ్య, ఎ.ఎల్లయ్య, డి.బాలయ్య, పి.రామస్వామి, ఎ.రామకృష్ణ, సత్యనారాయణ, పి.రాజశేఖర్, డి.రాజేష్‌తో పాటు మరో యాభై మంది బిఆర్‌ఎస్‌లో చేరినవారిలో ఉన్నారు.

## తెంగాణలో ఓట్ల వ్యాపారాన్ని అరికట్టండి

### సిఈవోకు ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక విజ్ఞప్తి

సైఫాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు,అభ్యర్థులు చేసే ఓట్ల వ్యాపారాన్ని పూర్తి అరికట్టాలని సీనియర్ జర్నలిస్టులు,జర్నలిస్టు సంఘాలతో కూడిన ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ప్రతినిధులు రాష్ట్ర ఎన్నికలప్రధానాధికారి వికాస్‌రాజ్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక నాయకులైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెండరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఆలిండియ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ కే.కోటేశ్వర్‌రావు,తెలంగాణరాష్ట్ర జర్నలిస్ట్స్‌ల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంచిన్న వెంకటేశ్వరరావు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం వెంకటేశ్వర్లు తదితరు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వికాస్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

## టిడిపికి రాజీనామా చేసిన బిల్డర్ ప్రవీణ్



నల్లకుంటలో జరిగిన సమావేశంలో టిడిపికి రాజీనామా ప్రకటిస్తున్న ఆపార్టీ సీనియర్ నేత బిల్డర్ ప్రవీణ్

హైదరాబాద్ నవంబరు 6 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి బిల్డర్ ప్రవీణ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ పదవులకు రాజీనామా చేశారు. ఎన్నికల్లో టిడిపి పోటీ చేయకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై పార్టీకి రాజీనామా చేసినట్లు సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. 30 ఏళ్లుగా టిడిపిలో అంకిత భావంతో పనిచేశానని ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని విభేదిస్తూ పార్టీ వీడాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పార్టీకి రాజీనామా చేయడం కొంత బాధగా ఉన్నప్పటికీ తప్పనిపరిస్థితుల్లో పార్టీ వీడుతున్నట్లు పేర్కొన్నారు. తన రాజీమానా లేఖను పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు పంపినట్లు తెలిపారు. జంటనగరాలతో పాటు అంబర్‌పేట నియోజకవర్గంలో టిడిపి అభివృద్ధికి ఎంతో కృషి చేశానని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేయవద్దని పార్టీ అధిష్టానం నిర్ణయించడం బాధకరమని అన్నారు. తనతోపాటు టిడిపి లో పలు స్థాయిలలో ఉన్న తన అనుచరులు రాచర్ల భాస్కర్, నల్ల అనిల్ కుమార్, సత్యనారాయణ, రాహుల్‌యాదవ్, మధుసూదన్, రఘు, భానుప్రకాష్, బిక్షపతి చారి, నారాయణ, శివ, రాజ్‌కుమార్, రాఘవేంద్ర తదితరులు కూడా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన అనుచరులతో చర్చించి ఏపార్టీలో చేరేది త్వరలో చర్చిస్తామని ప్రకటించారు.

### గ్యాస్‌పైప్ లీక్.. ఇద్దరికీ తీవ్ర గాయలు



పేట్‌బషీరాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త : పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి కొంపల్లి ప్రధాన రహదారి ప్రక్కనే రోడ్డు విస్తరణ పనుల కోసం జెసిబి సహాయంతో గుంత తొవ్వుతున్న క్రమంలో గ్యాస్ పైప్ లైన్ పగిలింది. పగిలిన పైప్ నుండి గ్యాస్ లీకేజ్ కావడంతో స్థానికంగా ఉన్న షాపులలో నుండి భయంతో పరుగుతు తీశారు. పక్కనే ఉన్న వ్యక్తి సిగరెట్ తాగుతుండగా మంటలు అంటుకుని ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన ఇద్దరినీ దగ్గర్లో ఉన్న రష్ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో మంటలను అదుపు చేశారు.



నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి శ్రుతిహాసన్



బాలానగర్ ఫిరోజ్‌గూడ ప్రాంతంలోని ఎన్‌ఎస్‌కెకె పాఠశాలలో జరిగిన సాహిత్య పురస్కారాన్ని దామోదర్ మౌజ్ నుంచి అందుకుంటున్న పిఎస్ మాథ్యూస్


VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GURVINDER SINGH, S/o. Late HARDEV SINGH, R/o. H.No.1-29-51/38, Flat No.32, Kamalaya Enclave, Thirumalgiri, Sec.bad-015. Have Changed My Name from GURVINDER SINGH to GURVINDER SINGH CHATRATH for all purposes.
(Ro.No.063478)

★ I, RAJWINDER KAUR W/o. GURVINDER SINGH, R/o. H.No.1-29-51/38, Flat No.32, Kamalaya Enclave, Thirumalgiri, Sec.bad-015. Have Changed My Name from RAJWINDER KAUR to RAJWINDER KAUR CHATRATH for all purposes.
(Ro.No.063479)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

IN THE COURT OF THE HON'BLE XII ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT : L.B. NAGAR
O.S. No. 431 OF 2023
Between:
Kotimreddy Vinay Reddy, & another ...Plaintiffs
AND
Thatikonda Narahari Reddy ...Defendant
NOTICE
To,
Thatikonda Narahari Reddy S/o T. Somi Reddy, Aged 47 years, Occu: Business, R/o Villa No.111, Villa Scapes, Sy.No. 46, Behind ZPHS School, Gandipet Village & Mandal, Ranga Reddy District - 500 075
The above-named Plaintiffs have filed the above Suit vide O.S. No. 431 of 2023 against the Defendant for Recovery of Money and the said matter stands posted to 07.12.2023 for your appearance. Hence you are hereby directed to appear before the Court on 07.12.2023 at 10.30 A.M. either in person or through your Advocate, in case of your failure the matter will be decided in exparte.
BY ORDER OF THE COURT
K. V. SUDHAKAR
SUNDEEP. R.P
ADVOCATES
# Flat No.501, Prashanthi Nilayam, Road No.3, Green Hills Colony, Kothapet, Hyderabad.

IN THE COURT OF THE HONOURABLE II ADDL. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI
O.S.No. 274 of 2023
Between:-
Smt.K.Louis Raju and 4 others ....Plaintiffs
And
Smt. K. Kavitha ... Defendant
To
Smt. K. Kavitha D/o Sri K.Narsaiah, W/o K.Ramchander, aged about 60 years, Occ: Housewife, R/o Plot No. 35, East Anandbagh, Malkajgiri, Medchal Malkajgiri District. And also H.No.3-103, Narasimha Reddy Nagar, Malkajgiri, Medchal Malkajgiri District.
(Sole Defendant)
Whereas the above named plaintiffs have the suit in O.S.No.274 of 2023 on the file of the Hon'ble IInd Addl. Senior Civil Judge, Medchal Malkajgiri District at Malkajgiri against you for recovery of possession and injunction of the suit schedule property i,e All that plot No. 35, in survey Nos 33, 34, 484 and 487, admeasuring 240 Sq. yards, equivalent to 200 Sq. Meters situated at East Anandbagh, Malkajgiri Village, urban Taluk, G.P. Malkajgiri, Ranga Reddy District, presently Medchal Makajgiri District, , bounded by : North :Plot No.22, South: Road, East: Plot No. 36 and West : Plot No.34 , you are therefore hereby called upon to appear before the Hon'ble IInd Addl. Senior Civil Judge, Medchal Malkajgiri District at Malkajgiri at 10.30AM on 24-11-2023 in the proceedings in O.S.No.274 of 2023 either in person or through an Advocate failing which the Hon'ble Court will proceed with the matter in your absence.
(BY ORDER OF THE HON'BLE COURT)
A.Saibaba
Advocate
HIGH COURT OF TELANGANA
Office : H.No. 8-3-301, Second Bazar Secunderabad, Hyderabad District, T.S- 500 003. Ph :+91-98491 94468
e-mail: saiakula@yahoo.com

IN THE COURT OF THE HONOURABLE II ADDL. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI
I.A.No. 559 of 2023
IN
O.S.No. 274 of 2023
Between:-
Smt.K.Louis Raju and 4 others ....Petitioners/Plaintiffs
And
Smt. K. Kavitha ... Respondent/Defendant
To
Smt. K. Kavitha D/o Sri K.Narsaiah, W/o K.Ramchander, aged about 60 years, Occ: Housewife, R/o Plot No. 35, East Anandbagh, Malkajgiri, Medchal Malkajgiri District. And also H.No.3-103, Narasimha Reddy Nagar, Malkajgiri, Medchal Malkajgiri District.
(Sole Respondent/Defendant)
Whereas the above named petitioners/ plaintiffs have the above I.A.No. 559 of 2023 in O.S.No.274 of 2023 on the file of the Hon'ble IInd Addl. Senior Civil Judge, Medchal Malkajgiri District at Malkajgiri against you for restraining, you and your agents, workmen, servants, labourers, assigns, successors in interest and all people claiming through you from alienating or creating any charge over or interest by the third parties in the petition schedule property i,e All that plot No. 35, in survey Nos 33, 34, 484 and 487, admeasuring 240 Sq. yards, equivalent to 200 Sq. Meters situated at East Anandbagh, Malkajgiri Village, urban Taluk, G.P. Malkajgiri, Ranga Reddy District, presently Medchal Makajgiri District, , bounded by : North :Plot No.22, South: Road, East: Plot No. 36 and West : Plot No.34 , you are therefore hereby called upon to appear before the Hon'ble IInd Addl. Senior Civil Judge, Medchal Malkajgiri District at Malkajgiri at 10.30AM on 24-11-2023 in the proceedings in I.A.No. 559 of 2023 in O.S.No.274 of 2023 either in person or through an Advocate failing which the Hon'ble Court will proceed with the matter in your absence.
(BY ORDER OF THE HON'BLE COURT)
A.Saibaba
Advocate
HIGH COURT OF TELANGANA
Office : H.No. 8-3-301, Second Bazar Secunderabad, Hyderabad District, T.S- 500 003. Ph :+91-98491 94468
e-mail: saiakula@yahoo.com

IN THE COURT OF THE HONBLE XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COUT AT SECUNDERABAD
O.S. NO. 840 OF 2023
BETWEEN:
1. Koranki Jayalaxmi & Others ...Plaintiffs No. 1 to 4
AND
1. The Thasildar Musheerabad Mandal, Secunderabad
2. To All concerned ...Defendants No. 1&2
To,
All concerned
Please take notice that the Plaintiff's herein filed the above suit for declaration seeking to declare them as legal heirs of late Koranki Gopala Krishna. If any person or persons having any objection for the same they shall appear before this Honble court in O.S. NO. 480/2023 at 10.30. A.M, on 22/11/2023 when the matter is taken up either in person or through a duly instructed Advocate and file their objections if any as otherwise the matter will proceeded and adjudicated as per law
// BY ORDER OF JUDGE//
M.S CHANDRESH
K.V. AJITH KUMAR
(Advocate's)
310, 3rd floor R.R. Towers Chirag Ali lane, Abids, Hyderabad 500001

## ఎల్‌బినగర్ అప్పుడెట్లుండే.. ఇప్పుడెట్లుంది.. : సుధీర్‌రెడ్డి


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ గతంలో ఎట్లుండే..ఇప్పుడు ఎట్లుందో గుర్తించి ఓటు వేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ డిఫెన్స్ కాలనీలో పొనుగోటి రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముద్దగోని రామ్మోహన్‌గౌడ్‌తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక పార్కులు ఎల్‌బినగర్‌లో ఉన్నాయన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడంలో భాగంగా లాక్‌డౌన్‌లో సర్వీస్ రోడ్లు వెడల్పు చేయడం జరిగిందన్నారు. 8నుంచి 80సంవత్సరాలు కలిగిన వారందరికి కావాల్సిన సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగానే ప్లేగ్రౌండ్స్, జిమ్స్, సీనియర్ సిటిజన్ భవనాలు, కమ్యూనిటిహాల్స్, స్విమ్మింగ్ పూల్స్ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలోనే అత్యుత్తమ స్మశానవాటిక ఎల్‌బినగర్‌లో ఉందన్నారు. సిఎం కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని, 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని కొనసాగించాలని కోరారు. మూసీపై ఈస్ట్, వెస్ట్‌ను కలుపుతూ కారిడర్ ఏర్పాటు కానుందని, దీంతో ట్రాఫిక్ కష్టాలు చాలా వరకు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో వేంరెడ్డి నర్సింహారెడ్డి, గజ్జల మదుసూధన్‌రెడ్డి, నల్ల రఘుమారెడ్డి, సుంకోజు కృష్ణమాచారి, ముడుపు రాజిరెడ్డి, చీర తిరుమలేష్, మేక సురేందర్ రెడ్డి, అంజిరెడ్డి, యాదగిరిరెడ్డి, రోజారెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వండి : సామ


రంగారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న నాయకులు

**వనస్థలిపురం, నవంబర్ 6 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల లో భాగంగా బి.యన్.రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి సమక్షంలో సాహెబ్‌నగర్ నుంచి మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై భారీ సంఖ్యలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు నచ్చి చేరామని గ్రామాభివృద్ధి, సమస్యలు పరిష్కరించాలన్నారు. బిజెపి ఒక్కసారి అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అంజన్‌కుమార్, శంకర్, సుభద్ర, మల్లీశ్వరి, శ్రీవాణి, పుణ్యవతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
**నాగోల్‌లో...** నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేంద్రనాథ్ ఆధ్వర్యంలో సామ రంగారెడ్డి శ్రీ అభయ హనుమాన్ దేవాలయంలో పూజ చేసి బస్తీవాసులను కలిసి, ఇంటికి వెళ్లి బీజేపీ పథకాలను తెలియజేసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణగౌడ్, సిద్దల ఐలయ్య, వస్పరి మల్లేష్ ,దప్పు రాజు, దశరథ్‌సాగర్, మైనం రాజేశ్వర్, పద్మరెడ్డి, శ్యామల, కాలం శెట్టిలయ, చంద్రశేఖర్‌గుప్త, ప్రభాకర్‌గౌడ్, చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు. **లింగోజిగూడలో...** లింగోజిగూడ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు అఖిల్‌రెడ్డి ఎల్‌బినగర్ బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ ఎల్‌బినగర్‌లో బిజెపి విజయకేతనం ఎగురవేయనుందన్నారు. బిజెపిలో చేరిన వారిలో పవన్ ముదిరాజ్, సంతోష్, శివ యాదవ్, శివగౌడ్‌లు ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి : అజిత్‌రెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి

**మలక్‌పేట, నవంబర్ 6 ప్రభాతవార్త:** మలక్‌పేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మలక్‌పేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అక్బర్‌బాగ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తీగల సునరితా రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తెల్ల మహేష్, మంచికంటి జగన్, చల్లూరి రఘునందన్ రెడ్డి, గౌర శశిధర్, రాధ, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అనయ కళాశాలలో ఘనంగా స్వాగత వేడుకలు


సాంస్కృతిక వేడుకల్లో ప్రదర్శిస్తున్న విద్యార్థులు

**వనస్థలిపురం, నవంబర్ 6 ప్రభాతవార్త:** హస్తినాపురం డివిజన్ అనయ డిగ్రీ కళాశాల నూతన విద్యార్థులకు సీనియర్లు స్వాగతం పలుకుతూ స్వాగత వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సూర్యప్రవీన్, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌పై అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల చైర్మన్ పోరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు, క్రీడలు, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఫ్రెషర్స్‌కు నిర్వహించిన సాంస్కృతిక పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు.

## బిజెపి జెండా ఎగురవేస్తాం : సురేందర్‌రెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి అభ్యర్థి సంరెడ్డి సురేందర్‌రెడ్డి

**మలక్‌పేట, నవంబర్ 6 ప్రభాతవార్త:** మలక్‌పేటలో బిజెపి జెండా ఎగురవేస్తామని నియోజకవర్గ బిజెపి అభ్యర్థి సంరెడ్డి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మూసారాంబాగ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించి బిజెపికి ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రజలకు అందుబాటులోఉండి సమస్యలపరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతామని హామీనిచ్చారు.కార్యక్రమంలో నాయకులు సందడి సురేందర్‌రెడ్డి, సుభాష్‌చందర్‌జీ, కొప్పుల దినేష్, గౌర దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం: రంగారెడ్డి


కుంట్లూర్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి


రంగారెడ్డిని రాజీవ్‌గృహకల్పలో గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

**హైదరాబాద్, నవంబర్ 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ఇంటింటికీ ప్రచారం నిర్వహించి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషిచేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇబ్రహీంపట్నం అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామంలో ఆదివారం రాత్రి ఆయన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఒకటవ వార్డు కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించి రాజీవ్‌గృహకల్పలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. అదే విధంగా తొర్రూరు క్యాంప్ కార్యాలయంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీలో 4 మున్సిపాలిటీలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మహిళలు చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందానని చెప్పుకుంటున్న మంచిరెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి అంతంత మాత్రమేనన్నారు. అరకొరగా నిధులు కేటాయించి ఒకటికి రెండు సార్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడమేనా అభివృద్ధి అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలలో వ్యతిరేకత ఉందని కాంగ్రెస్ పార్టీలో చేరికలే దీనికి నిదర్శనమన్నారు. వేల కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం, మేడిగడ్డ బ్యారేజీలు మున్నాళ్ల ముచ్చటగా మారాయని, అవి కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల జేబులు నింపడానికే ఉపయోగపడ్డాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఇబ్రహీంపట్నంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు నాలుగువారాల పాటు అప్రమత్తంగా ఉంటూ సరైన పోల్‌మేనేజ్‌మెంట్‌తో విజయంకోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఉపాధ్యక్షురాలు చామ సంపూర్ణారెడ్డి, నాయకులు చిలుక మధుసూదన్‌రెడ్డి, చామకృష్ణారెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, చల్లూరి మురళీధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జోర్కశ్రీరాములు, కొండల్‌గౌడ్, అణుకిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## మైనార్టీలు బీఆర్ఎస్ పార్టీ వెంటే : బిఎల్ఆర్


సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

**నాచారం, నవంబర్ 6 ప్రభాతవార్త:** మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం వైపే మైనార్టీ ప్రజలు ఉన్నారని ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్ ఆధ్వర్యంలో పలువురు నాచారంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనార్టీలు బిఎల్ఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మైనార్టీ యువకులకు ప్రభుత్వ పథకాలన్నింటినీ అందజేసే భాధ్యత తనదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్ తథితరులు పాల్గొన్నారు.
**మల్లాపూర్‌లో....** మహ్మద్ అక్బర్, మహ్మద్ బాబు ఆధ్వర్యంలో మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి లక్ష్మారెడ్డి హాజరై మైనార్టీల కోసం ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను వివరించారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసిచూపిస్తానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ పన్నాల, నాయకులు గొల్లూరి అంజయ్య, బద్రుద్దీన్ తదిరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పని చేసేది కాంగ్రెస్ : అక్బర్

**మలక్‌పేట, నవంబర్ 6 ప్రభాతవార్త:** ప్రజల కోసం పని చేసే కాంగ్రెస్‌పార్టీ అని మలక్‌పేటనియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. సోమవారం మూసారాంబాగ్ డివిజన్ ఇందిరానగర్, సాయినగర్, సంజీవయ్యనగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ 6గ్యారంటీలతో ప్రతి కుటుంబానికి చేయూత ఇచ్చేందుకు వస్తుందన్నారు. నియోజకవర్గంలో 15 ఏళ్ళ క్రితం జరిగిన అభివృద్ధి తప్ప అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి తనను గెలిపించాలని అక్బర్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయసింహారెడ్డి పోలం రవీందర్, బద్దం సురేందర్‌రెడ్డి, లింగాల శ్రీనివాస్, చిట్టంపల్లి కిరణ్, చంద్రశేఖర్ , షకీల్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో షేక్ అక్బర్, చిత్రంలో విజయసింహారెడ్డి తదితరులు

## ఆరు పథకాలను కాంగ్రెస్ అమలు చేస్తుంది : కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి


పార్క్‌లో స్థానికులను కలిసిన కిచెన్నగారి లక్ష్మారెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని మహేశ్వర నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి(కేఎల్ఆర్) పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ చిత్రలేఔట్‌కాలనీ, ఆర్కేపురం పార్కులు, హరిపురికాలనీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మార్నింగ్‌వాక్ చేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి బారి మేజరిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు దేవ భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, పిట్ట హరినాథ్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్‌నేత, బండి మధు, నల్లంకి ధనరాజ్ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, పగడాల శ్రీశైలం, కృష్ణ, రాజునాయక్, ప్రేమ్‌నాయక్, భాస్కర్‌నాయక్ ఇస్మాయిల్, సలీం పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు కృషి


బిఎస్‌పి అభ్యర్థి మనోహర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

**సరూర్‌నగర్, నవంబర్ 6 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి కృషి చేస్తానని నియోజకవర్గ బిఎస్‌పి అభ్యర్థి కొత్త మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని కందుకూరు, అల్మాస్‌గూ రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాలకు చెందిన వందలాది మంది యువకులు, వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కొత్త మనోహర్‌రెడ్డి సమక్షంలో బిఎస్‌పిలో చేరారు. ఈ సందర్భంగా వారికి నీలి కండువాలు వేసి ఆయన ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెఎంఆర్ ట్రస్ట్ ద్వారా తాను చాలా సేవా కార్యక్రమాలు చేశాననీ అందులో భాగంగా జాబ్ మేళాలు నిర్వహించి వందలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించానని వెల్లడించారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను తీరుస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేష్‌చారి, గుడ్ల శ్రీనివాస్, ఇందుమతి, పివై గిరి, దూసకంటి రవి, ఆలేటి శేఖర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయడానికి ఢిల్లీ నుంచి గల్లికి వచ్చా : మధుయాష్కిగౌడ్


ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కిగౌడ్

**హైదరాబాద్, నవంబర్ 6 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ఢిల్లీ నుంచి గల్లీకి వచ్చానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్‌లో సోమవారం పాదయాత్ర నిర్వహించి ప్రజలను కలుసుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పాదయాత్రకు స్వచ్ఛందంగా పోటెత్తిన జనం అడుగడుగునా జననీరాజనం నీవే మా ఎమ్మెల్యే అంటూ నినాదాలతో హోరెత్తించారు. పాదయాత్ర మార్గ మధ్యలో ఇస్త్రి చేస్తూ, అరటిపళ్ళు అమ్ముతూ, సామాన్య ప్రజల్లో ఒకడిగా కుటుంబసభ్యుడిగా ప్రతి కుటుంబాన్ని అన్నా, అక్క, చెల్లి, తమ్ముడు అంటూ పలకరిస్తూ హస్తం గుర్తుకు ఓటేయవలసిందిగా కోరారు. నియోజకవర్గాన్ని కరప్షన్ ఫ్రీ, కబ్జా ఫ్రీ, కచరా ఫ్రీగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అన్నారు. స్థానికంగా గంజాయి, లిక్కర్, డ్రగ్స్ ఏరులై పారుతున్నాయని వాటిని కట్టడి చేస్తామన్నారు. గడ్డిఅన్నారంలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో 50 మందితో చేరిన టి.మంజుల తదితరులకు కండువా కప్పిన కాంగ్రెస్ పార్టీలోకి మధుయాష్కిగౌడ్ ఆహ్వానించారు. అదేవిధంగా నాగోల్ డివిజన్ సాయినగర్ కాలనీలో పర్యటించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇన్చార్జి జక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, బద్దుల వెంకటేష్‌యాదవ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన యాప్రాల్ తమిళులు


కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి సమక్షంలో పార్టీలో చేరిన స్థానికులు

**నేరేడ్‌మెట్, నవంబర్6 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్‌తోనే అభివృద్ధి జరుగుతుందని మైనంపల్లి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని యాప్రాల్ జేజేనగర్‌లో తమిళులు జయరమన్, రాజ్‌కుమార్, నర్సింగ్‌రావు, అరవింద్, ఫ్రాంక్లిన్‌ల ఆధ్వర్యంలో సుమారు 100 మంది ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆరు పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేకర్, మోతె సాయికుమార్, చిత్ర, గోకుల్, ఆర్య రాజు, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.
**వై.ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో...** మల్కాజిగిరి డివిజన్ సఫిల్‌గూడ, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ న్యూ శ్రీనగర్‌కాలనీ, గోపాల్‌నగర్, జవహర్‌నగర్‌లలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతోకలిసి కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి మైనంపల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. హనుమంతరావుకు కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, మోహన్‌రాజు, లక్ష్మీనారాయణ, శారద, ఉమేష్‌సింగ్, సత్యమూర్తి, బి.కె.శ్రీనివాస్, సత్యనారాయణ, సంపత్‌రావు, రోజారమణి పాల్గొన్నారు.

## సిద్దాల బీరప్ప కుటుంబానికి మంత్రి పరామర్శ

**సరూర్‌నగర్, నవంబర్ 6 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్ సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు సిద్దాల పెద్ద బీరప్పకు మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి సోమవారం కన్నుమూశారు. ఈ మేరకు సమాచారం అందుకున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిలు జిల్లెలగూడకు విచ్చేసి బీరప్ప తల్లి భౌతికకాయానికి నివాళులర్పించి బీరప్పను అదేవిధంగా బీరప్ప సతీమణి సిద్దాల లావణ్యను పరామర్శించారు.

## రామ మందిర అక్షింతలకు ఘన స్వాగతం

**సరూర్‌నగర్, నవంబర్ 6 ప్రభాతవార్త:** అయోధ్య రామమందిరంనుండి వచ్చిన అక్షింతల ర్యాలీకి బాలాపూర్‌లో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ పలువురితో కలిసి అయోధ్య శ్రీరాముని అక్షింతలకు పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనూ అదేవిధంగా తెలంగాణలోనూ రామ రాజ్యంకోసం బిజెపి కృషి చేస్తుందన్నారు. కాగా బాలాపూర్ అక్షింతల ర్యాలీకి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.

## చంపాపేటలో ఘనంగా ఏఐఏడి స్నాతకోత్సవం

**సైదాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త:** ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ డెంటిస్ట్రీ సొసైటీ 12వస్నాతకోత్సవాన్ని చంపాపేటలోని సామ సరస్వతి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఇంప్లాంటాలజి, ఎండో డాంటిక్స్, ప్రోస్తో డాంటిస్ట్, పెరియోడాంటిస్ట్, ఆర్థోడాంటిస్ట్ తదితర విభాగలకు చెందిన 300 మంది దంత వైద్యులకు ఐఐటి ప్రొఫెసర్ కృష్ణ మోహన్ రావు, ఐడిఏ ప్రెసిడెంట్ డాక్టర్ జ్వాలా చైతన్య, ప్రాక్టీస్ మేనేజ్‌మెంట్ గురు డాక్టర్ సుజిత్ పరదేశిలు సర్టిఫికేట్‌లు అందజేసి సత్కరించారు. ఏఐఏడి సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ సునీల్‌కొఠావార్ మాట్లాడుతూ దంతవైద్యులు సైద్ధాంతిక పరిజ్ఞానంతో పాటు క్లీనికల్ నైపుణ్యాలను కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మాక్సిల్లో ఫేషియల్ సర్జన్ డాక్టర్ కొక్కుల నవీన్, ఓరల్ పాథాలజిస్ట్ మోటుపల్లి నవీన్, ఓరల్ సర్జన్ డాక్టర్ సయ్యద్ అకీఫ్‌ద్దీన్, ఎండోడాంటిస్ట్ డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ బసవలింగం, డాక్టర్ నవీన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యువశక్తికి ప్రత్యర్థులు తట్టుకోలేరు: సబితా ఇంద్రారెడ్డి


యువతకు అభివాదం చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి: పక్కన ఎంపి రంజిత్‌రెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 6 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు మద్దతుగా శంఖారావం పూరించిన యువశక్తి సత్తాను చూసి ప్రత్యర్థి పార్టీలు తట్టుకోలేరని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జిల్లెలగూడలోని స్వాగత్ గ్రాండ్ చౌరస్తాలో నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ముద్దా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ గర్జన సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చేవెళ్ళ ఎంపి డాక్టర్ గడ్డం లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ జాతీయ మీడియా స్పోక్స్ పర్సన్ పటోళ్ళ కార్తీక్‌రెడ్డి, యువనేత పట్లోళ్ళ కౌశిక్‌రెడ్డిలు హాజరైన ఈ సభకు వేలాది మంది యువకులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ముగ్గురు కుమారులను చూస్తేనే ప్రత్యర్థుల్లో వణుకుపుడుతుందనీ ఇలాంటి పరిస్థితుల్లో నేడు వేలాదిగా నాకు మద్దతుగా తరలివచ్చిన యువశక్తిని చూసి తట్టుకోలేరని అన్నారు. యువతకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ చేయలేదనే వారి విమర్శలను యువతే తిప్పికొడుతుందని ఆమె స్పష్టం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించేంతవరకు యువత నిద్రపోదన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, అర్కల భూపాల్‌రెడ్డి, మీర్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డిలతో పాటు పలువురు కార్పొరేటర్లు, భారీ సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో మంచిరెడ్డిదే విజయం


పార్టీలో చేరిన నాయకులతో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 6 ప్రభాతవార్త:** మరోసారి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంనుంచి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విజయం సాధిస్తారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్డేపల్లి విజేందర్‌రెడ్డి, ఈదమళ్ల బలరాం, కళ్లెం ప్రభాకర్‌రెడ్డి, పాశం దామోదర్, దేవిడి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మంచిరెడ్డి విజయాన్ని కోరుతూ పెద్దఅంబర్‌పేట, కుంట్లూర్, తట్టిఅన్నారం, అదే విధంగా శ్రీరామనగర్ కాలనీ పరిధిలో నిర్వహించిన బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, తొర్రూరు పరిధిలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, ప్రభువర్ధన్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, కొనసాగిస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణలో అన్నివర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో అవసరమైన నిధులను కేటాయించి రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టినట్లు వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేయాలని నాయకులు ఇంటింటి ప్రచారం కొనసాగించారు. పసుమాములకు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు ముసరగారి రాజుగౌడ్ సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆయనకు గులాబీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు.

## తనను గెలిపిస్తే ఇంటి పన్నులు తగ్గించి రాజీవ్ గృహకల్ప రుణాల మాఫీ చేయిస్తా : అందెల


బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములుకు మంగళహారతులు పడుతున్న మహిళలు

**సరూర్‌నగర్, నవంబర్ 6 ప్రభాతవార్త:** ఈ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో భారీగా ఉన్న ఇంటి పన్నులను తగ్గిస్తామని అదే విధంగా రాజీవ్ గృహకల్ప నివాసుల ఇళ్ళ రుణాలను మాఫీ చేయిస్తానని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన కార్పొరేషన్‌లోని వివిధ కాలనీల్లో పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌లో పెరిగిన కాలనీలు, జనాభాకు అనుగుణంగా అభివృద్ధి లేదనీ బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో మాదిరిగా ఇంటి టాక్సులు మాత్రం ఉన్నాయని తెలిపారు. అంతే కాకుండా దాదాపు 2 లక్షల జనాభా ఉన్న కార్పొరేషన్‌లో పేదల కోసం పెద్దాసుపత్రి లేకపోవడం శోచనీయమన్నారు. తనను ఎన్నికల్లో గెలిపిస్తే ఇంటి పన్నులను తగ్గిస్తామని పేర్కొన్నారు. కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కొలన్ శంకర్‌రెడ్డి, సామ సంజీవరెడ్డి, నడికుడ యాదగిరి, గుర్రం మల్లారెడ్డి, ఏనుగు ప్రభాకంరెడ్డి, బిజెపి కార్పొరేటర్లతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

## ఎల్బీనగర్లో నాలుగు నామినేషన్ల దాఖలు

**హైదరాబాద్, నవంబర్ 6 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం 4 నామినేషన్లు ధాఖలు అయినట్లు ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజ తెలిపారు. దీంతో మొత్తం ఇప్పటివరకు ఎనిమిది నామినేషన్లు దాఖలైనట్లు వివరించారు. సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ తరపున చామకూర రాజయ్య, స్వతంత్ర అభ్యర్థులు పెండ్యాల వినోద్ కుమార్, నల్లమడుగు శోభారాణి, పాటిబల్ల అంజలి తమ నామినేషన్‌లు దాఖలు చేశారని తెలిపారు.

## ఎంఐఎం అభ్యర్థిగా బలాల నామినేషన్

**మలక్‌పేట, నవంబర్ 6 ప్రభాతవార్త:** మలక్‌పేట నియోజకవర్గ ఎంఐఎం అభ్యర్థిగా అహ్మద్ బలాల నామినేషన్ వేసారు. నియోజకవర్గంనుండి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం 4వ సారి మలక్‌పేట నియోజకవర్గంలోని నామినేషన్ కేంద్రంలో నామినేషన్ వేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో విజయం తనదేనని ధీమా వ్యక్తం చేసారు. అదే విధంగా స్వతంత్ర అభ్యర్థులుగా పోల్కం శ్రీనివాస్, అశోక్‌నాథ్, భార్గవి, అక్రమ్, అలీఖాన్‌లు నామినేషన్లు దాఖలుచేసినట్లు ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డి తెలిపారు. 4వ రోజు 5 నామినేషన్లు దాఖలయ్యాయని వివరించారు.


ఎంఐఎం అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల